## వేములవాడ రూరల్: ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్





**వేములవాడ/ ప్రజాదివాస్ ఏప్రిల్ 12** వేములవాడ పట్టణంలో, రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు..

## గుర్తుతెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పోలీస్ ల విజ్ఞప్తి



**ముస్తాబాద్/ ఏప్రిల్ 12 ప్రజాదివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం లోని ప్రజలు గుర్తుతెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు స్థానిక ఎస్సై గణేష్ విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంత మంది గుర్తు తెలియని వ్యక్తుల గుంపుగా ఏర్పడి తాము ప్రభుత్వ అధికారులమని జనాభా లెక్కల (సెన్సస్) సర్వే నిర్వహిస్తున్నామని చెప్పుకుంటూ ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళను లక్ష్యంగా చేసుకుని నీళ్లు కావాలని చెప్పి ఇంట్లోకి ప్రవేశించి, ఆమె చేతులు, కాళ్లు కట్టేసి,సుమారు 5 తులాల బంగారం, 68 తులాల వెండి ఆభరణాలను దోచుకున్నా సంఘటన నిజామాబాద్ జిల్లా బోధన్ లో జరిగింది. ఈలాంటి సంఘటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.ప్రస్తుతం ఎలాంటి అధికారిక జనాభా లెక్కల సర్వే జరుగడం లేదని ప్రజలు గమనించాలి.ప్రజలకు ముఖ్య సూచనలు.ప్రభుత్వ అధికారులమని చెప్పుకునే వ్యక్తులను సరైన ఐడీ కార్డులు పరిశీలించిన తరువాత మాత్రమే ఇంట్లోకి అనుమతించండి.ప్రస్తుతం ఎలాంటి జనాభా లెక్కల సర్వే జరుగడం లేదని గుర్తుంచుకోండి.గ్రామాలు, పట్టణాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 / 112 కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి.ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు మరింత అప్రమత్తంగా ఉండండి.

## ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్







**ముస్తాబాద్/ ఏప్రిల్ 12 ప్రజాదివాస్** ఈ రోజు ప్రకటించిన ఇంటర్ ఫలితాలో రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, విద్యార్థులు సాధించిన ఉత్తమ ఫలితాలు ఎంపీసీ – బి. దేవి శ్రీ ప్రసాద్ 960/1000బైపిసి – బి. శ్రీకాంత్ కుమార్ 962/1000 ఎంపీసీ – డి. రాంచరణ్ కుమార్ 455/470ప్రథమ మరియు ద్వితీయ సవత్సరంలో 56% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఎం.ఉదయ్ కుమార్ మరియు అధ్యాపక బృందం అభినందించార

## అణగారిన వర్గాల విముక్తి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సాయుధ పోరాట బాటలో నడిచిన మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు తిప్పిరి తిరుపతి

**కోరుట్ల /ఏప్రిల్ 12 ప్రజాదివాస్** కోరుట్ల పట్టణంలోని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం మరియు ఆపద్బాంధవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అక్కెనపల్లి భాస్కర్ మాట్లాడుతూ కేవలం వార్త పత్రికలు మాత్రమే చూసే ఒక గొప్ప విప్లవ యోధుడిని ప్రత్యక్షంగా కలుస్తామని కలలో కూడా ఊహించలేదని అనగారిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఒక నిబద్దత గల నాయకుడితో సంభాషించడం తమకు లభించిందని గొప్ప గౌరవ అద్భుత ఘట్టంగా భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు ప్రజా సమస్యల పట్ల దేవి గారికి ఉన్న నిబద్ధత ఆయన స్ఫూర్తి దాయక మాటలు తమకు ప్రజా సేవలో మరింత ఉత్సవాన్ని ఇచ్చాయని భాస్కర్ ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు మరియు ఆపద్బాంధవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు నవీన్ భద్ర శ్రీకాంత్ గంగాధర్ పాల్గొన్నారు



## వేములవాడలో ఏడాదవుతున్నా పూర్తికాని మార్కెట్ జోన్ పనులు: రోడ్డుపైనే విక్రయదారుల అవస్థలు

**- రూ. 80 లక్షలు వెచ్చించినా తప్పని తిప్పలు:**
**ఆగిపోయిన పనులతో విక్రయదారుల నరకయాతన**
**- మార్కెట్ జోన్ చుట్టూ పిచ్చిమొక్కలు, పాముల భయం:**
**పట్టించుకోని అధికారులు.. వేడుకుంటున్న వ్యాపారులు**
**- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవ చూపాలి: అసంపూర్తి**
**మార్కెట్ పనులపై విక్రయదారుల విజ్ఞప్తి**

**వేములవాడ/ ప్రజాదివాస్ ఏప్రిల్ 12** వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులో నిర్మిస్తున్న వీధి విక్రయ మార్కెట్ జోన్ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. దాదాపు 80 లక్షల రూపాయల భారీ వ్యయంతో చేపట్టిన ఈ పనులు ఏడాది గడిచినా పూర్తికాకపోవడంపై స్థానిక కూరగాయల విక్రయదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడంతో తమకు కష్టాలు తప్పడం లేదని వారు వాపోతున్నారు.ప్రస్తుతం మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో విక్రయదారులు రోడ్డుపైనే వ్యాపారాలు కొనసాగించాల్సి వస్తోంది. మండుతున్న ఎండలకు, అకాల వర్షాలకు తడుస్తూ వ్యాపారం చేయడం నరకప్రాయంగా మారిందని వారు ఆవేదన చెందుతున్నారు. పనులు ఆగిపోయిన మార్కెట్ పరిసరాల్లో పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగిపోవడంతో పాములు, ఇతర విషకీటకాలు స్వైరవిహారం చేస్తున్నాయని, ప్రాణభయంతో గడపాల్సి వస్తోందని విక్రయదారులు పేర్కొంటున్నారు. గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు. తమ సమస్యను గుర్తించి ప్రభుత్వ విప్, స్థానిక



ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ చూపాలని విక్రయదారులు కోరుతున్నారు. నిలిచిపోయిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించి, మార్కెట్ జోన్‌ను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని, తద్వారా తమకు సురక్షితమైన వ్యాపార వాతావరణం కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మున్సిపల్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ: ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రజాదివాస్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 12:**
నగర పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమించే మున్సిపల్ కార్మికుల ఆరోగ్యాన్ని సంరక్షించడం మనందరి బాధ్యత అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ జిడబ్ల్యుఎంసి కార్మికుల కోసం ఫీనిక్స్ ఫౌండేషన్ మరియు శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఆయన ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కూడా పాల్గొని సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు.కార్మికుల సేవలు అమూల్యమైనవి: ఎమ్మెల్యే నాయినిశిబిర ప్రారంభోత్సవంఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరాన్ని అందంగా, ఆరోగ్యం గా ఉంచడంలో మున్సిపల్ సిబ్బంది పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు.ఆరోగ్యమే మహాభాగ్యం: ప్రజల ఆరోగ్యంతో పాటు, క్షేత్రస్థాయిలో పనిచేసేసిబ్బంది ఆరోగ్యం కూడా ప్రభుత్వానికి అంతే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.అవగాహన అవసరం: మారుతున్న జీవనశైలి దృష్ట్యా కంటి చూపుపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇలాంటి శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దాతలకు పిలుపు: సామాజిక సేవా సంస్థలు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రజా సేవలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.నిర్వాహకు లకుఅభినందనలుసేవా దృక్పథంతో ఉచిత శిబిరాన్ని నిర్వహిస్తున్న ఫీనిక్స్ ఫౌండేషన్ మరియు శంకర కంటి ఆసుపత్రి ప్రతినిధులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. కార్మికులకు కేవలం పరీక్షలే కాకుండా, అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం, శస్త్రచికిత్స అవసరమైన వారికి తదుపరి ఏర్పాట్లు చేయడం అభినంద నీయమని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, జవీనూ సి.ఎం. హెచ్.ఓ రాజిరెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఎం హెచ్ ఓ (వీనూ) రాజేష్, నాయకులు కమల్, క్రాంతి, వివిధ విభాగాల ఆర్పీలు మరియు పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. వైద్య బృందం సిబ్బందికి అత్యాధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించి, కంటి సంరక్షణపై సూచనలు చేశారు.



## మందమర్రి పాత బస్టాండ్‌లో అద్వైత జన్మదినం సందర్భంగా మజ్జిక పంపిణీ

**- సేవా కార్యక్రమానికి వ్యాపారస్తుల సంఘం ముందడుగు**

**ప్రజాదివాస్ ప్రతినిధి మందమర్రి, ఏప్రిల్ 12,**మందమర్రి పాత బస్టాండ్ వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. గోదారి రజిత--రామ్మోహన్ (రిషి పతంజలి స్టోర్) దంపతుల కుమార్తె అద్వైత జన్మదినాన్ని పురస్కరించుకుని మజ్జిక పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా పాత బస్టాండ్ పరిసరాల్లో ఉన్న కార్మికులు, ప్రయాణికులు, స్థానికులకు మజ్జిక పంపిణీ చేయడం ద్వారా సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సహకరించారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ వ్యాపారస్తుల సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థంగా లేదా ప్రత్యేక సందర్భాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలనుకునే దాతలు సంఘాన్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

